క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



మంగపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఇన్చార్జ్ ఎంపీడీఓగా పూర్తి అదనపు బాధ్యతలను బుధవారం స్వీకరించారు. ప్రస్తుత ఎంపీడీఓగా పనిచేస్తున్న కర్నాటి శ్రీధర్ 15 రోజులు సెలవుపై వెళ్లడంతో శ్రీనివాస్‌కు బాధ్యతలను అప్పగించారు.

ప్రైవేటు పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలి

ములుగు రూరల్: ములుగు జిల్లాలో అర్హత గల ప్రైవేటు ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి దరఖాస్తులు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారిణి భాగ్యలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 సంవత్సరంలో 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్, 5వ తరగతి రెసిడెన్షియల్ కోసం ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన ఆంగ్ల మాధ్యమ పాఠశాల కోసం 22వ తేదీ నుంచి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వసతి గృహం, మౌలిక వసతులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో పదో తరగతి 90శాతం ఉత్తీర్ణత, 50శాతం ప్రథమ ఉత్తీర్ణ కలిగి ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఏటూరునాగారం: మండలంలోని శంకరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి ఈశ్వరయ్య సతీమణి పుష్పలత అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో శంకరాజుపల్లి సర్పంచ్ శకుంతల ముకుందరావు, అంతటి నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, నాయకులు పద్మ, లక్ష్మినారాయణ, రామకృష్ణ, చిన్ని, ముత్తయ్య, ఆరీఫ్, సమ్మయ్య, రాజేష్, కుర్మ శ్రీను, పాలకుర్తి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ములుగు రూరల్: జిల్లాకేంద్రానికి చెందిన బాణాల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్ బుధవారం పరామర్శించారు. అనంతరం సర్వర్ చారిటబల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఆమె వెంట ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

భూమి పూజ

మహదేవపూర్: మండల కేంద్రంలోని తస్సార్ కాలనీలో నూతన వర్క్ షెడ్ నిర్మాణ భూమి పూజను సర్పంచ్ శ్రీపతిబాపు ప్రారంభించారు. వర్క్‌షెడ్ మంజూరు పత్రాన్ని లబ్ధిదారుడికి అందించారు. అనంతరం వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్న సర్పంచ్ శ్రీపతిబాపును సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పంచాయతీ పారిశుద్ధ్య స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, శ్రీ షిర్డీ సాయి బాబా దేవస్థాన చైర్మన్ మెరుగు లక్ష్మణ్, పురోహితులు కృష్ణమూర్తి, దేవాంగ కుల పెద్దలు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

కాటారం: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సీఆర్పీఎఫ్ జవాన్ చిక్కుల పల్లి మనోహర్ తోడ్పాటును అందించారు. మండలంలోని దామెరకుంట ఎస్సీకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మనోహర్, అతని మిత్రులతోకలిసి బుధవారం టై బెల్టులు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు తమ వంతు సాకారం అందించి.. వారు ఉన్నత స్థానంలో నిలవడం కోసం కృషి చేస్తున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని రవి, అల్లాడి రాజయ్య, ఉపాధ్యాయులు సుష్మా, దేవేందర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన

మల్హర్: మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెప్రగతి పనులను డీఎల్‌పీఓ సుధీర్‌బాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో, రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని చెప్పారు. ప్రతి రోజు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు, తాగు నీటి సరఫారాపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు.

గద్దెకు చేరిన గుట్ట దేవత





మల్లూరు గుట్ట నుంచి దేవతను ఎదుర్కోలుకు తీసుకొస్తున్న పూజారులు, వడ్డెలు

● కొనసాగుతున్న సమ్మక్క– సారలమ్మ జాతర

మంగపేట: మండలంలోని మల్లూరు పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో కొనసాగుతున్న సమ్మక్క– సారలమ్మ జాతరలో భాగంగా గుట్ట దేవత బుధవారం రాత్రి గద్దెపై కొలువు దీరింది. జాతర రెండో రోజు కార్యక్రమంలో బాగంగా ఆలయపూజారి(దేవరబాల) పూనెం జనార్దన్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన కుల పెద్దలు మల్లూరుగుట్టపై గుట్ట దేవతను ఆదివాసీ గిరిజన సంప్రదాయం ప్రకారం పూజారి వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోలు వాయిద్యాలతో గుట్ట నుంచి వచ్చిన గుట్ట దేవత(సమ్మక్క)కు మామిడిగూడెంలోని సమ్మక్క–సారలమ్మ ఆలయం నుంచి వచ్చిన వేల్పులు(దేవర) కర్రలతో మల్లూరు గ్రామంలోని మెట్టుగూడెం వద్ద డోలు వాయిద్యాలు, హకుం కొమ్ము ఊదుతూ పూజారులు, వడ్డెలు ఎదురుర్కోలు కార్యక్రమాన్ని ఆదివాసీ సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మామిడిగూడెం ఆలయానికి వెలుతున్న గుట్ట దేవరకు గ్రామస్తులు నీళ్ళ బిందెలతో ఎదురేగి నీళ్ళారబోసి తమ పిల్లా పాలను సల్లంగ చూడు తల్లీ అంటు దండాలు పెట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. యువకులు, మహిళలు గిరిజన సాంప్రదాయానికి అద్దం పట్టే విదంగా దారి పొడవునా దీంసా నృత్యాలు చేశారు. గుట్ట దేవతను రాత్రి 7.35 గంటలకు గద్దెకు చేరింది.

గద్దెకు చేరిన అమ్మవారిని భక్తులు, మామిడి గూడెం గ్రామస్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో తలపతి పూనెం వెంకటేశ్వర్లు, వడ్డె రేగ లక్ష్మయ్య, వాసం సాంబశివరావు, తాటి చందు, ఎట్టి సాయి, నల్లెబోయిన నాగమల్లేష్, కుల పెద్దలు కల్తి ఆనందరావు, పాయం సతీష్, యాలం రాజశేఖర్ ఆలయ వర్కింగ్ కమిటీ నాయకులు మారబోయిన గోవర్దన్ యాలం కాంతారావు, తోలెం శ్రీను, తాటి విజయ్‌బాబు, నల్లెబోయిన లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి



అదనపు కలెక్టర్‌తో మాట్లాడుతున్న జగదీశ్

ములుగు రూరల్: జిల్లా కేంద్రంలో వ్యవసాయ భూములను అక్రమంగా వెంచర్లు చేస్తూ ప్రభుత్వం నిబంధనలు పాటించని వారిపై ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ అన్నారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ వైవీ గణేష్ (రెవెన్యూ)ను తన కార్యాలయంలో కలిసి మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చే క్రమంలో నాలా అనుమతులు, డీటీసీపీ లేఅవుట్ అనుమతులు పొందకుండా ప్లాట్లు చేసి రియల్ వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారని అన్నారు. వ్యవసాయ భూములను వెంచర్లు చేస్తు పంట కాలువలను నాశం చేస్తు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నిబంధనల మేరకు ప్రభుత్వానికి చెల్లించవలసిన సొమ్ముకు ఎగనామం పెడుతూ దందా కొసాగిస్తున్నారని అన్నారు. రియల్ వ్యాపారులకు సహకరిస్తున్న పంచాయితీ, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికార పార్టీ నాయకులమని చెప్పుకుంటూ రియల్ దందా చేసిన వారిని ఉపేక్షించకుడదని అన్నారు. కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేందర్, రాజుయాదవ్, శ్రీనివాస్, సమ్మయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

ఎంపిక



సతీష్‌కుమార్

ఎస్ఎస్‌తాడ్వాయి: ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయీస్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీరాముల సతీష్‌కుమార్ ఎంపికయ్యారు. మంగపేట మండలం జెడ్పీఎస్ఎస్‌లో సతీష్‌కుమార్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ ఫైనల్ సెలక్షన్ పోటీల్లో ములుగు జిల్లా తరఫున పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ 2022–23 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై నట్లు సతీష్ కుమార్ తెలిపారు. డెహ్రాడూన్‌లో ఈ నెల 20నుంచి 24 వరకు జరిగే పోటీల్లో తెలంగాణ రాష్ట్ర సివిల్ ఎంప్లాయీస్ పురుషుల కబడ్డీ జట్టు తరఫున ఆడనున్నారు. సతీష్‌కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేస్తున్న సీతక్క

ఎస్ఎస్‌తాడ్వాయి: క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే సీతక్క అన్నా రు. బుధవారం మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని బోటిలింగాల గ్రామంలో అడవారి అప్పయ్య జాతరను పురస్కరించుకుని లింగాల నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలిబాల్ పోటీల ప్రారంభోత్సవానికి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా సీతక్క మాట్లాడారు. క్రీడాల్లో గెలుపు ఓటములలు సహజమని.. క్రీడలతోపాటు చదువులో రాణించాలని సూచించారు. యువత సన్మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుల ఆశయాలను నేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రంకోళ్ల తిరుపతి, మాజీ ఎంపీటీసీ పోతరాజు, జిల్లా నాయకుడు అరెం లచ్చుపటేల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే మేడారం జాతర అభివృద్ధి



మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

ఎస్ఎస్‌తాడ్వాయి: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరను అభివృద్ధి చేస్తామని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ బుధవారం మండలంలోని మేడారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన, రాక్షస పాలన నడుస్తుందని అంతం చేయాలని పిలుపునిచ్చారు. మేడారం కేంద్రంగా ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతరైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు అధికారం వచ్చిన 9 సంవత్సరాల పరిపాలనలో ఏ రోజు కూడా ప్రభుత్వం ప్రత్యక్ష కార్యక్రమాల్లో పాల్గొనలేదన్నారు. కమిషన్ల కోసం కోట్ల రూపాయలు జాతర పేరుతో నామమాత్రపు పనులు చేయించి దండు కుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఉచిత విద్య వైద్యం, రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పోడుభూమి సమస్య ఎక్కువగా ఉందని, ప్రభుత్వం ఓట్ల రాజకీయాల నిమిత్తమే సర్వేలతో కాలం గడుపుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా క్రిష్ణవేణి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ, మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరు నరేష్, మండల ప్రదాకార్యదర్శి తాళ్లపెల్లి లక్ష్మణ్, ములుగు మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు చందా మహేష్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదరి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు సిద్దబోయిన పాపారావు, మండల ఉపాధ్యక్షుడు కొండబత్తుల లక్ష్మణ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు జీడి ప్రశాంత్, బూత్ అధ్యక్షుడు వల్లేపు కిరణ్, సిద్దబోయిన నారాయణ, నాయకులు కొప్పుల సుధాకర్, పోరిక వెంకట్రామ్, మేడారం వార్డు మెంబర్ జవహర్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుడిపై దాడి అమానుషం



సమావేశంలో మాట్లాడుతున్న రవిచందర్

ములుగు రూరల్: యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌పై బీఆర్ఎస్ గుండాల దాడి అమానుషం అని ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రలో యువజన నాయకుడు తోట పవన్‌పై వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే వినయ్‌కుమార్ అనుచరులు గంజాయి మత్తులో అరాచకానికి పాల్పడ్డారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, దాడికి కారణమైన వినయ్ భాస్కర్‌పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, ఆకుతోట చంద్రమౌళి, జక్కుల రేవంత్‌యాదవ్, తిరుపతి, నాగరాజు, భద్రయ్య, రత్నం భద్రయ్య, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటిపరీక్షలు చేసుకోవాలి



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుమలత

ఏటూరునాగారం: అంధత్వ సమస్యను పరిష్కరించుకోవాలని ఎంపీపీ అంతటి విజయనాగరాజు, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, సర్పంచ్ రామ్మూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 9వ వార్డులో పల్లె దవాఖానలో కంటివెలుగు వైద్య శిబిరాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అంధత్వ సమస్యలు ఉన్నవారు శిబిరానికి వచ్చి పరీక్షించుకొని అద్దాలు ఉచితంగా తీసుకోవాలన్నారు. ఐడ్రాప్స్, ఏ,డీ విటమిన్ మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే శస్త్ర చికిత్సలు అవసరం ఉంటే సిఫారస్ చేస్తామన్నారు. కంటి సమస్యకు అనుగుణంగా అద్దాలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి సుమలత, అఫ్తాల్మిక్ అసిస్టెంట్ దిలీప్‌కుమార్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు సుజాత, పద్మ, వార్డు సభ్యులు రామగోని అశ్వినిప్రమోద్, ఎర్రల్ల స్వరూప సారయ్య, రంజిత్, చిప్ప నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, గ్రామ కార్యదర్శి అశోక్, రవీందర్, మినాజ్, రాంబాబు, అనిల్, ఆశ కార్యకర్తలు మాధవి, స్వరూప, శారద పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి రూరల్: విద్యుత్‌శాఖలో పని చేస్తున్న అర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్–82 కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగుల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట ఉద్యోగులతో ధర్నా నిర్వహించారు. అనంతరం టెక్నికల్ డీఈ విజయరాజుకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించని పక్షంలో దశల వారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. విద్యాసాగర్, అంజయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించాలి

● డీఈఓ పాణిని



పరీక్షల తీరును పరిశీలిస్తున్న డీఈఓ పాణిని



విద్యార్థినులతో మాట్లాడుతున్న డీటీడీఓ పోచం

ములుగు రూరల్: పదో తరగతి విద్యార్థుల్లో వార్షిక పరీక్షల భయాన్ని తొలగించే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. విద్యార్థులు సమయాని వృదా చేయకుండా పరీక్షలపై దృష్టి పెట్టాలని తెలిపారు. విద్యాశాఖ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేసిన తల్లితండ్రుల లేఖను తప్పనిసరిగా అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో సమగ్ర విక్షన క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఏసీజీఈ అప్పని జయదేవ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎస్ఎస్‌తాడ్వాయి: పదోతరగతి పరీక్షల్లో విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ డీటీడీఓ పోచం అన్నారు. బుధవారం మండలంలోని ఊరట్టంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన అకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థినుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థినులు నాణ్యమైన ఆహారాన్ని పెడుతున్నారా అని ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల్లో విద్యార్థినులు 10/10 జీపీఏ మార్కులు సాధించాలని ఉపాధ్యాయులు విద్య బోధించాలన్నారు. పాఠశాలల్లోని సమస్యలు, సౌకర్యాలపై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట పాఠశాల ఇన్‌చార్జీ హెచ్‌ఎం పెనక వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు విశ్వనాథం, సిద్దబోయిన స్వామి పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి



ములుగు రూరల్: ములుగు జిల్లా బందారుపల్లి శివారులో అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, మాదిగ దండోరా జాతీయ నాయకుడు చుంచు రవి, నెమలి నర్సయ్య కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ క్రిష్టా ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించిందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమించేందుకు చూస్తున్నారని తెలిపారు. స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి భూ అక్రమణను కట్టడి చేయాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ 15 రోజుల్లో భవన నిర్మాణ నిధులకు అనుమతులు ఇప్పిస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో మారాతి రవిందర్, నద్దునూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ థింకింగ్ డే

భూపాలపల్లి అర్బన్: స్కౌట్ పితామహుడు రాబర్ట్ బెడెన్ పౌల్ జన్మదిన సందర్భంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్, సింగరేణి డిస్ట్రిక్ట్ భూపాలపల్లి ఏరియా ఆధ్వర్యంలో వరల్డ్ థింకింగ్ డే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏరియాలోని సుభాష్‌కాలనీ స్కౌట్స్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు హాజరై స్కౌట్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. స్కౌట్ అండ్ గైడ్స్ సేవే పరమార్ధంగా రూపొందిన వ్యవస్థ బ్రిటన్‌లో ప్రారంభమై ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కరువు కాటకాలు, వరదల సమయంలో బాధిత కుటుంబాలకు ఈ సంస్థ అందించే సేవలు గొప్పవన్నారు. అనంతరం ఇటీవల శిక్షణ పొందిన సభ్యులకు సర్టిఫికెట్స్ అందించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి తుకారాం, సీనియర్ పీఓ శ్యాంప్రసాద్, స్కౌట్ సభ్యులు రాజమౌళి, పవన్ పాల్గొన్నారు.

మత్స్య రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం



శిక్షణ ఇస్తున్న మత్స్యశాఖ సిబ్బంది

మంగపేట: మత్స్య పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐటీడీఏ ఏటూరునాగారం పెసా కోఆరినేటర్ కొమరం ప్రభాకర్ అన్నారు. మండలంలోని బోరునర్సాపురం, వాడగూడెం గ్రామాల్లోని గిరిజన మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై జిల్లా మత్స్య శాఖ అధికారి పిల్లి శ్రీపతి ఆధ్వర్యంలో మూడు రకాల వృత్తి నైపుణ్యత పరీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలలు విసరడం, ఈతకొట్టడం, వల లాగడం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. గిరిజన మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి ఉచిత వలలు, 75 శాతం రాయితీపై సైకిళ్లు, మోటార్ వెహికిల్స్ వంటి యంత్రాలతో పాటు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల రూపాయలు అందుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యత శిక్షణతో పాటు సొసైటీలో సభ్యత్వానికి నైపుణ్యత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాడగూడెం మాజీ సర్పంచ్ వాసం బుచ్చయ్య, ఉమ్మడి వరంగల్ సొసైటీ డైరెక్టర్ రవి, మానికకృష్ణ, మత్స్యశాఖ సిబ్బంది, పెసా మెబిలైజర్లు మడి శోభన్, జోగ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా కల్యాణలక్ష్మి



వెంకటాపురం(కె): చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య

మంగపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మిపథకం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా 37 మంది లబ్ధిదారులకు చెక్కులను జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం అందిస్తున్న సాయంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రారంభించి, అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి, జూనియర్ అసిస్టెంటు నందకిశోర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు చెక్కులు అందుకున్నారు. కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు గార్లపాటి రవి, కొండపర్తి సీతాదేవి, తదితరులు ఉన్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దేవ్‌సింగ్

ములుగు రూరల్: విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్యా దేవ్ సింగ్ అన్నారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలో ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఆయన స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థులకు నీట్, ఎంసెట్ స్టడీమెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.